క్లుప్తంగా

నేత్రదానం



బుట్ల రమణమ్మ (ఫైల్)

విడవలూరు: స్థానిక కామాక్షినగర్‌కు చెందిన బుట్ల రమణమ్మ(80) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఆమె నేత్రాలను విడవలూరు గ్రామానికి చెందిన మనసేవా సంస్థ వ్యవస్థాపకుడు దేవళ్ల శ్రీనివాసులురెడ్డి సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌కు దానం చేశారు. ఐ టెక్నీషియన్ నాగేశ్వరరావు నేత్రాలను సేకరించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పుస్తకాల పంపిణీ



పొదలకూరులో..

పొదలకూరు: మండలంలోని మహ్మదాపురం ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలో గల 24 అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యా పాఠ్య ప్రణాళిక పుస్తకాలను సూపర్‌వైజర్ ఆదినారాయణమ్మ బుధవారం పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు రోహిణి, శరణ్య తదితరులు పాల్గొన్నారు.



మనుబోలులో..

మనుబోలు: మనుబోలు క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు పుస్తకాలను సూపర్‌వైజర్ రమణమ్మ పంపిణీ చేశారు. మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని ఆమె కోరారు.

యోగాతో జీవన ప్రమాణాలు మెరుగు



మనుబోలు: నిత్యం యోగా సాధన చేయడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని యోగా ట్రెయినర్ చెలికం కోటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. యోగాంధ్రలో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగా తరగతులను బుధవారం నిర్వహించారు. యోగా ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు బలరామయ్య, మల్లికార్జున, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

కోలాట భజన గురువుకు నివాళి



పొదలకూరు: మండలంలోని మొగళ్లూరులో కోలాట భజన గురువు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత చెన్నూరు సుబ్బారెడ్డికి పార్టీ నేతలు తదితరులు బుధవారం నివాళులర్పించారు. సుబ్బారెడ్డి మృతికి సంతాపసూచకంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న భజన గురువుల బృందం భజన నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఆకుల లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు చెన్నూరు విజయలక్ష్మి, కేతు రామిరెడ్డి, గుంటి శ్రీనివాసులు, నేతలు యనమల శ్రీనివాసులు రెడ్డి, ఆకుల గంగిరెడ్డి, యశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

విడవలూరు: మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గుబ్బా రాధయ్య సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా రామతీర్థంలోని ఆయన నివాసంలో బుధవారం జరిగిన ఉత్తరక్రియల్లో డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు బుధవారం పాల్గొన్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ నేతలు అనపల్లి ఉదయ్‌భాస్కర్, బుచ్చిగారి తిరుపతయ్య, కాగొల్లు చిన మస్తానయ్య పాల్గొన్నారు.

పనికి రావొద్దన్నారనే అక్కసుతో..

- వ్యక్తిపై కత్తితో దాడికి యత్నం

నెల్లూరు(క్రైమ్): పని నుంచి తొలగించారనే అక్కసుతో ఎలక్ట్రీషియన్‌పై సహాయకుడు కత్తితో దాడికి యత్నించిన ఘటనపై కేసును వేదాయపాళెం పోలీసులు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు నగరపాలక సంస్థలో అవుట్‌సోర్సింగ్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన ఉద్దేష్.. నగరానికి చెందిన పవన్‌ను సహాయకుడిగా రెండు నెలల క్రితం పెట్టుకున్నారు. మద్యం మత్తులో పవన్ పలుమార్లు అసభ్యపదజాలంతో దూషించసాగారు. దీంతో పనిలోకి రావొద్దని సూచించారు. ఈ క్రమంలో పూటుగా మద్యాన్ని మంగళవారం సేవించిన పవన్, ఎలక్ట్రీషియన్ ఇంటికెళ్లి చంపేస్తానంటూ కత్తితో దాడికి యత్నించారు. ఇంట్లోకి వెళ్లి తలుపు గడియపెట్టుకోవడంతో పవన్ వెళ్లిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిధులున్నా.. అలా వదిలేశారు

- అసంపూర్తిగా నగర పంచాయతీ భవనం
- గాంధీనగర్‌లో పునాదులు దాటని సచివాలయం
- ముందుకు కదలని సబ్‌స్టేషన్ నిర్మాణం



గాంధీనగర్‌లో పిచ్చిమొక్కలతో నిండి అసంపూర్తిగా సచివాలయ భవనం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: నగర పంచాయతీ పరిధిలో ప్రధాన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిపోయింది. పట్టణంలో చెప్పుకోదగ్గ నిర్మాణం ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పట్టణంలోని నగర పంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయించి, నిర్మాణ పనులు కూడా మొదలుపెట్టారు. ఈలోపు సాధారణ ఎన్నికలు రావడంతో ఎలక్షన్ కోడ్ కారణంగా అధికారులకు తీరిక లేకపోవడం తదితర కారణాలతో నిర్మాణం పునాదు దశలో ఆగింది. ఇదే భవనానికి ప్రస్తుత కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా నిర్మాణం పూర్తికాలేదు. కారణాలు ఏమిటో అంతుపట్టడం లేదు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆమె బుచ్చిరెడ్డిపాళెంలో ఇప్పటివరకు అన్ని శాఖల అధికారులతో ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో ఏ శాఖలో ఏం జరుగుతుందో, పురోగతి తదితర విషయాలు ప్రజలకు తెలియడం లేదు.

అధ్వానంగా సచివాలయం దుస్థితి

నగర పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ సచివాలయం పునాదుల దశ దాటలేదు. ఈవిషయమై కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ కౌన్సిల్ సమావేశంలో సచివాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కానీ ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. దీంతో సచివాలయం పిచ్చిమొక్కలతో నిండి అధ్వానంగా మారింది. ఇప్పటికైనా నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

భూమి పూజతో సరి

దాదాపు రెండునెలల క్రితం పంచేడు గ్రామ పొలాల్లో ఓ దాత అందజేసిన స్థలంలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, విద్యుత్‌శాఖ అధికారులు సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూరల్ ప్రాంతాలలో లో-ఓల్టేజీ సమస్యను తగ్గించేందుకు సబ్‌స్టేషన్ నిర్మాణం చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. అయితే దీని నిర్మాణం కూడా పునాదుల దశ దాటలేదు.

నిర్మాణాలపై ఏదీ శ్రద్ధ?

నగర పంచాయతీకి సంబంధించి నుడా నిధులు రు.కోటి, కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.కోటి ఇటీవల మంజూరయ్యాయి. అయితే ఈ నిధులన్నీ టీడీపీ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాలకే కేటాయించారని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు అంటున్నారు. ప్రాధాన్యతా క్రమం, ప్రజలకు అవసరమైన భవనాలు నిర్మించే విషయంలో శ్రద్ధ చూపలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చర్యలు తీసుకుని నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



దుస్థితిలో నగర పంచాయతీ కార్యాలయ భవనం



పంచేడులో పునాదుల దశ దాటని సబ్‌స్టేషన్ నిర్మాణం

విద్యతోనే ఉన్నత స్థానం



విద్యాసామగ్రి అందుకున్న వారితో అధికారులు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: విద్యతోనే ఉన్నత స్థానానికి చేరుకుంటారని తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రిని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ చదువుకోవడం వల్ల సమాజంలో గౌరవం, వ్యక్తిగతంగా ఆత్మవిశ్వాసం ఏర్పడుతాయని పేర్కొన్నారు. కలాం, అంబేడ్కర్, పూలే వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం దాతలు దొడ్ల కోదండరామిరెడ్డి, చరణ్‌రెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటరత్నం, ఉపాధ్యాయుడు సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో సమస్యలపై ఆరా



గిరిజన కాలనీలో పేరుకుపోయిన మురుగును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కొడవలూరు: మండలంలోని మానేగుంటపాడు గిరిజన కాలనీలో ఎంపీడీఓ ఎ.వెంకట సుబ్బారావు బుధవారం పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రెయినేజీ సౌకర్యం లేనందున మురుగునీరు రోడ్లపైకి వస్తూ దుర్వాసనతో సహజీవనం చేస్తున్నామని గ్రామస్తులు ఎంపీడీఓ దృష్టికి తెచ్చారు. వెంటనే రోడ్డుపైకి మురికి నీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేష్‌ను ఆదేశించారు. అనంతరం గ్రామస్తులతో ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో డ్రెయినేజీ ప్రధాన సమస్యగా ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకుపోయి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ వెంట రామన్నపాళెం పంచాయతీ కార్యదర్శి డి.సురేష్‌కుమార్ ఉన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



పొదలకూరు: మండలంలోని వివిధ జెడ్పీ హైస్కూళ్లలో ఎంతో కాలంగా పనిచేసి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్న భౌతిక శాస్త్ర టీచర్ సుధాకర్‌ను స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సత్కరించారు. పొదలకూరులోని జెడ్పీ హైస్కూల్ నుంచి బోగోలు జెడ్పీ హైస్కూల్‌కు బదిలీపై వెళ్తుండటంతో ఆయన్ను సన్మానించారు. ఎంఈఓ - 2 శోభనాద్రి, బోగోలు భాస్కర్‌రెడ్డి, హెచ్‌ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తలారికి బట్టేపాటి సంఘీభావం



రంగయ్యకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నరేంద్రరెడ్డి

ఇందుకూరుపేట: అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) పరిరక్షణకు మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టేపాటి నరేంద్రరెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. కల్యాణదుర్గంలో సాగుతున్న యాత్రలో బుధవారం నరేంద్రరెడ్డి పాల్గొని, మాట్లాడారు. పార్టీ పీఏసీ సభ్యుడు, కల్యాణదుర్గం సమన్వయకర్త రంగయ్య జూన్ 4న నుంచి 62 గ్రామాల్లో 209 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయడం అభినందనీయమని కొనియాడారు. పార్టీ నాయకులు షబ్బీర్, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయం



కోవూరు పాటూరు ఉన్నత పాఠశాలలో..



కోవూరు జేబీఆర్ ఉన్నత పాఠశాలలో..

కోవూరు: తమ పాఠశాలలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని పాటూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గణపర్తి వెంకటేశ్వర్లునాయుడు అన్నారు. ఈ మేరకు పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులు, పీడీలను ఆయన బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన పాలోజి వెంకటరమణ, బదిలీపై వెళ్లిన పీడీ భీమతాటి వెంకటరమణయ్య, ఉపాధ్యాయులు పర్వతరెడ్డి జనార్దన్‌రెడ్డి, కోవూరు తాలేబు, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, రవిశంకర్‌లు గత ఐదేళ్లుగా పాటూరు ఉన్నత పాఠశాలను కోవూరు మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అంకితభావంతో విధులు నిర్వహించారని, జిల్లాలో వరుసగా రెండుసార్లు స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డును సాధించినట్లు తెలిపారు. ఈ క్రమంలో బదిలీపై వెళ్తున్న వారిని సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

సన్మానం

కోవూరు: పట్టణంలోని జేబీఆర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు షరీఫ్, రమణయ్య పదవీ విరమణ చేయడంతో డీవీఈఓ నాయక్, ఎంఈఓ-2 చెంచులక్ష్మి తదితరులు పాల్గొని, వారిని సత్కరించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహారెడ్డి, టీఎన్‌సీ కళాశాల ప్రిన్సిపల్ సికిందర్, ప్రధానోపాధ్యాయులు హరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన ర్యాలీ



కోవూరు: మండల కేంద్రమైన కోవూరులో సత్యాన్వేషణ చైతన్య ధ్యాన ప్రశాంతి నిలయం, శ్రీకృష్ణ ధ్యానయోగ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో యోగా ఆవశ్యకతపై బుధవారం ఉదయం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బజారు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ యోగా ద్వారా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 21న కోవూరు బాలికోన్నత పాఠశాలలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యోగా గురువులు జనార్ధన్, సురేష్, రవి, గోపాలకృష్ణ, రఘురామయ్య, సలీం, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



తోటపల్లిగూడూరు: తోటపల్లిగూడూరు తహసీల్దార్‌గా బాధ్యతలను పద్మావతి బుధవారం స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జిగా వ్యవహరించిన కృష్ణప్రసాద్ నెల్లూరు రూరల్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఈ క్రమంలో గూడూరు డివిజన్లో తహసీల్దార్‌గా పనిచేస్తున్న పద్మావతి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

రైతు సేవా కేంద్రాల్లో యూరియా



నార్తురాజుపాళెంలో..

కొడవలూరు: రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ ఎస్.విజయలక్ష్మి కోరారు. మండలంలోని నార్తురాజుపాళెంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రైతు సేవా కేంద్రాల్లో ప్రస్తుతానికి యూరియా మాత్రమే అందుబాటులో ఉందని, ఇతరత్రా ఎరువులు అవసరమైన రైతులు సంబంధిత వీఏఏను సంప్రదించి ఆర్డర్ పెట్టుకుంటే తెప్పించి ఇస్తామన్నారు. అదేవిధంగా గురువారం నుంచి సొసైటీల్లోనూ ఎరువులు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులకున్న పొలం విస్తీర్ణం ఆధారంగా అవసరమైన మేర ఎరువులు ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఈఓ వెంకట్రావు, వీఏఏ అభిజ్ఞాన, రైతులు పాల్గొన్నారు.

➡ విడవలూరు: అన్నదాత సుఖీభవ పథకంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఏఓ లక్ష్మి అన్నారు. మండలంలోని వరిణి, రామతీర్థం గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో బుధవారం ఆమె అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ఫలితాల ఆధారంగానే ఎరువులు వాడాలని సూచించారు. అనంతరం గ్రామంలోని పొలాలను సందర్శించారు. కార్యక్రమంలో వీఏఏలు మహేష్, పూజిత, వరిణి పంచాయతీ సెక్రటరీ జయలక్ష్మి, వీహెచ్‌ఏ సౌజన్య, సర్పంచ్ రావెళ్ల మల్లికార్జున, స్థానిక నాయకులు మదులూరు వెంకటరాజు, బెల్లంకొండ శ్రీధర్, ఉప్పాల వెంకట రమణయ్య పాల్గొన్నారు.

➡ కోవూరు: మండలంలోని ఇనమడుగు-1, 2 రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రజనీ ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ, సస్యరక్షణపై పలు సూచనలు చేశారు. వీఏఏలు స్వేతాలేఖ, శిరీష పాల్గొన్నారు.

➡ పొదలకూరు: మండలంలోని మహ్మదాపురం, తాటిపర్తిలో పొలంబడి కార్యక్రమాలను ఏఓ ప్రతాప్ నిర్వహించారు. నారుమడుల్లో పాటించాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం స్టేటస్‌ను తెలుసుకునేందుకు గానూ రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లాలని సూచించారు. ఏఈఓ ఏడుకొండలునాయక్, వీఏఏలు భారతి, మౌనిక పాల్గొన్నారు.

➡ మనుబోలు: సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యమివ్వాలని మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణయ్య పేర్కొన్నారు. మండలంలోని అక్కంపేట రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువుల వినియోగంలో నియంత్రణ పాటించాలని కోరారు. రైతులు ముందుగా తమ పొలాల్లో భూసార పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. ఏఏఓ కళారాణి, రైతు నేతలు పల్లంరెడ్డి శ్రీహరిరెడ్డి, తాటపరెడ్డి సతీష్‌రెడ్డి, అంబటి శ్రీనివాసులురెడ్డి, పూండ్ల రామ్మోహన్‌రెడ్డి, కండ్రాతి శ్రీనివాసులు, దొడ్ల వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు: తాటిపర్తిలో వరినాట్ల పరిశీలన



మనుబోలు: అక్కంపేటలో..



విడవలూరు మండలంలో..



కోవూరు: ఇనమడుగులో..

వేడుకగా ఆంజనేయుని గ్రామోత్సవం

పొదలకూరు: పట్టణంలోని మారుతినగర్‌లో కొలువైన వీర అభయాంజనేయస్వామి గ్రామోత్సవాన్ని వేడుకగా మంగళవారం నిర్వహించారు. ఉభయకర్తలుగా రెడ్డి జనసేవాసంఘం వ్యవహరించింది. గ్రామోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మైదుకూరు వారి బృందావనం, కాంతార నృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామోత్సవం బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగనుంది.



పాఠశాలను తరలించొద్దని ఆందోళన



మనుబోలు: తమ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను తరలించొద్దని, ప్రస్తుతం ఉన్న చోటే కొనసాగించాలని మనుబోలు అరుంధతీయవాడ వాసులు కోరారు. ఈ మేరకు స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద బుధవారం చేపట్టిన ఆందోళనలో వారు మాట్లాడారు. రూ.లక్షలను వెచ్చించి అరుంధతీయవాడలో పాఠశాలను నిర్మించారని, తాజాగా మోడల్ స్కూల్ పేరుతో 3, 4, 5వ తరగతుల విద్యార్థులను రెండు కిలోమీటర్ల దూరంలోని మెయిన్ పాఠశాలకు తరలించేందుకు యత్నించడం దారుణమని చెప్పారు.

మైపాడు వీఆర్వో మృతి

ఇందుకూరుపేట: మండలంలోని మైపాడు వీఆర్వో ఎన్.నాగేశ్వరరావు(43) బుధవారం మృతిచెందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. నెల్లూరు నగరం వెంకటేశ్వరపురంలోని ఆయన నివాసంలో మృతిచెండంతో మృతదేహాన్ని స్వగ్రామం కొడవలూరు మండలంలోని దామేగుంటకు తరలించినట్లు తెలిసింది. కాగా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.